క్లుప్తంగా

లోకకల్యాణార్థం శ్రీ బుధవ్రతం

మధురానగర్(విజయవాడసెంట్రల్): శ్రీ శివ జ్ఞాన పీఠం ఆధ్వర్యాన బుధవారం సీతారాం పురం చాపరాల వారి వీధిలో లోక కల్యాణార్థం శ్రీ బుధ వ్రతం నిర్వహించనున్నట్లు పీఠం ఆర్గ నైజర్ పేర్ల శ్యాంప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ శివజ్ఞాన పీఠాధిపతి శ్రీ శివాచార్యస్వామి వారి చేతులమీదుగా శ్రీబుధ వ్రతం సాయంత్రం 6 గంటలకు జరు గుతుందన్నారు. సామూహిక శ్రీ బుధ వ్రతం లో ప్రతి ఒక్కరూ ఉచితంగా పాల్గొని వ్రతం ఆచరించవచ్చని అన్నారు. ఈ సదవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

నిరుపేదలకు అన్నసమారాధన



అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): కళ్ళే లలిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సింగ్‌న గర్ రైతుబజార్ వద్ద మంగళవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ట్రస్ట్ డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి, కళ్ళే జయదుర్గ, మేఘవాణి పాల్గొని ముందుగా కళ్ళే లలిత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ట్రస్ట్ ద్వారా ప్రతి నెలా నిరుపేద ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, పేద ప్రజలకు సహాయం చేయడం ఆ భగవం తునికి సేవ చేయడంతో సమానమన్నారు. గత 28 నెలల నుంచి పేద ప్రజలకు దుస్తులు, దుప్పట్లు, తోపుడు బండ్లు, ఏసీ బాక్స్‌లు అన్న దాన కార్యక్రమాలను చేపడుతున్నామని వివరించారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు కళ్ళే నాగే శ్వరరావు, గుండారపు హరిబాబు, ముప్పూరి హరీష్, ఎం.జశ్విన్, జి.ధ్రువన్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో అనూష ప్రతిభ



అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): ఈ నెల 10వ తేదీన గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి చెస్ ఓపెన్ టోర్నమెంట్‌లో న్యూరాజరా జేశ్వరీపేటలోని కేర్ అండ్ షేర్ స్కూల్‌కు చెం దిన 8వ తరగతి విద్యార్థిని అవ్వారు అనూష ప్రతిభ కనబర్చింది. అండర్-15 కేటగిరీలో ఏడు రౌండ్లకు గాను నాలుగు పాయింట్లు సాధించి ట్రోఫీని, సర్టిఫికెట్‌ను సాధించింది. చెస్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని అనూషను పాఠశాల హెచ్‌ఎం ఎం.శ్రీనివాస రావు, ఉపాధ్యాయిని ఎం.మనిబాల, చెస్ కోచ్ అవ్వారు రామకృష్ణ తదితరులు అభినందిం చారు. అనూష భవిష్యత్తులో మరిన్ని విజయా లను సాధించి పాఠశాలకు, నగరానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

అంకితభావంతో చేసిన సేవలతోనే గుర్తింపు



లబ్బీపేట(విజయవాడతూర్పు): అంకిత భావం, క్రమ శిక్షణతో చేసిన సేవలే గుర్తింపు ఇస్తాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మాచర్ల సుహాసిని అన్నారు. నగరంలోని డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో జాతీయ ఆరోగ్య మిషన్ కంటిన్‌జెంట్ వర్కర్‌గా పని చేసి ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన జక్కా పాండురంగారావు అభినందన సభ మంగళ వారం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అద నపు డీఎంహెచ్‌ఓ డాక్టర్ జూపూడి ఉషారాణి, డెప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఇందుమతి, ఆర్ బీఎస్‌కే అధికారి డాక్టర్ మాధవి, డాక్టర్ మోతీ బాబు, పద్మావతి, లక్ష్మోజి, మహేష్ తది తరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు



లబ్బీపేట(విజయవాడతూర్పు): నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తు న్నారని డీఎంహెచ్‌ఓ డాక్టర్ మాచర్ల సుహాసిని అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పుర స్కరించుకుని మంగళవారం నగరంలోని డీఎం హెచ్‌ఓ కార్యాలయంలో పలువురు మహిళా వైద్యాధికారులను సత్కరించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ సుహాసిని మాట్లాడుతూ సామాజిక అభివృద్ధిలో మహిళలు తమ వంతు పాత్ర నిర్వహిస్తూ ముందుకు దూసుకు పోతు న్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా డీఎల్‌ఓ డాక్టర్ జూపూడి ఉషారాణి, డీఐఓ డాక్టర్ అమృ త, డెప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఇందుమతి, ఆర్‌బీఎస్‌కే అధికారి డాక్టర్ మాధవి, డీఎంఓ డాక్టర్ మోతీబాబు, డాక్టర్ నవీన్, డాక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

నవ శకానికి నాంది పలికిన వైఎస్సార్‌సీపీ

- ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా
- వాడవాడలా ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దిన వేడుకలు



కేక్ కట్‌చేస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, డెప్యూటీ మేయర్ పక్కన ఎమ్మెల్సీ రుహుల్లా, కార్పొరేటర్లు



అభిమానులతో కలిసి కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): రాజకీయ పార్టీ అంటే ఎలా ఉండాలి... ప్రభుత్వం అంటే ఏ విధంగా ప్రజలకు అందుబాటులో ఉండాలనే నిర్వ చనానికి నిలువెత్తు నిదర్శనం వైఎస్సార్‌సీపీ అని, ఆదర్శ పాలనతో దేశ చరిత్రలోనే వైఎస్సార్‌సీపీ సరికొత్త శకానికి నాంది పలికిందని ఎమ్మెల్సీ ఎండీ రుహుల్లా అన్నారు. వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దిన వేడుకలు సింగ్‌నగర్ ఆంధ్రప్రభ కాలనీలోని సెం ట్రల్ వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా జరిగాయి. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డెప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజ, సెం ట్రల్ నియోజకవర్గ పరిధిలోని వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు, నాయకులు, అభిమానులతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొన్న ఆయన ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేకు కట్‌చే శారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాల సాధన కోసం ఏర్పడిన పార్టీ వైఎస్సార్‌సీపీ అని, ఆ మహనీయుడు కన్న కలలను సాకారం చేసేందుకు ఆయన తనయుడు, మన ముఖ్యమంత్రి వైఎస్ జగ న్‌మోహన్‌రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసి చెప్పుకునే విధంగా జగనన్న రాష్ట్ర ప్రజలకు సుపరిపాలనను అందిస్తు న్నారని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మళ్లీ ప్రభంజనాన్ని సృష్టించి మరో నవ చరిత్రను లిఖిం చడం తథ్యమన్నారు. కార్పొరేటర్లు అలంపూరు విజయలక్ష్మి, ఉమ్మడి రమాదేవి, ఎండీ షాహీనా సుల్తానా, ఇసరపు దేవి, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

ఎమ్మెల్యే మల్లాది విష్ణు కార్యాలయంలో...

ఎమ్మెల్యే మల్లాది విష్ణు కార్యాలయంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే విష్ణు కేకు కట్ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు.

మంచి చేసే ప్రభుత్వానికి అండగా ఉండాలి

- ఏపీ ఫైబర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్ గౌతంరెడ్డి
- ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినోత్సవం

మధురానగర్(విజయవాడసెంట్రల్): మంచి చేసిన ప్రభుత్వానికి అండగా ఉండాలని ఏపీ ఫైబ ర్‌నెట్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి అన్నారు. స్థానిక 28వ డివిజన్ ఫుడ్ జంక్షన్ సమీపంలో మంగళవారం వైఎస్సార్ ట్రేడ్‌యూనియన్ ఆధ్వర్యాన వైఎస్సార్‌సీపీ ఆవి ర్భావ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదవాడి పక్షాన సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఉంటే... పొత్తు లతో అధికారంలోకి రావాలని ప్రతిపక్షాలు కుయుక్తులు పన్నుతున్నాయన్నారు.చేసిన మం చిని చూసి నచ్చితేనే ఓటు వేయమని అడిగిన ఏకై క సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. పేదలకు మంచి చేసే పార్టీకే మళ్లీ పట్టం కట్టేం దుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్మికులు జగన్‌మోహన్ రెడ్డికి అండగా ఉంటారన్నారు. రాష్ట్ర అభివృద్ధిపై అసత్యాలు మాట్లాడుతున్న ప్రతిపక్ష నాయకులకు బహిరంగ చర్చకు



వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరిస్తున్న డాక్టర్ పూనూరు గౌతంరెడ్డి

రావాలని గౌతంరెడ్డి సవాల్ విసిరారు. విజయవాడ నగరాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశామని, దేశం అంతా విజయవాడ వైపు చూసే విధంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ఎన్ని కుయుక్తులు పన్నినా వైఎస్సార్‌సీపీ అఖండ విజయం సాది స్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో 30వ డివిజన్ కార్పొరేటర్ బీహెచ్ఎస్‌వీ జానారెడ్డి ట్రేడ్ యూనియన్ నాయకులు విశ్వనాథ రవి, ప్రదీప్, కనపర్తి కొండలరావు, గుడ్డేటి అనిల్‌కు మార్ తదితరులు పాల్గొని మాట్లాడారు. కమ్మిలి రత్నకుమార్, వర్మ వైఎస్సార్‌సీపీ నాయకులు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.



కేశినేని భవన్‌లో వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దిన వేడుకలు

రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అఖండ విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సా ర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేశినేని భవన్‌లో ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ దినం

విజయవాడ స్పోర్ట్స్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవి ర్భావ దిన వేడుకలు విజయవాడ ఎంపీ కేశినేని నాని కార్యాలయం(కేశినేని భవన్)లో మంగళవారం ఘనంగా జరిగాయి. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయ కులు లింగమనేని శివరామప్రసాద్ పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మైనారిటీ నాయకులు షేక్ అమానుల్లా, ప్రముఖ వైద్యురాలు, సామాజికవేత్త నూరీ పర్వీన్, ఐ-టీడీపీ జిల్లా మాజీ అధ్యక్షుడు అద్దేపల్లి శివసుందరరాజు, దళిత నాయకులు నీలం దేవదానం, ఎక్కిరాల హనుమంతరావు, వైఎస్సార్ సీపీ నాయకులు దూది బ్రహ్మయ్య, తస్లీమా భాను, యనమద్ది నాగమల్లే శ్వరరావు, ఫయాజ్ పాల్గొన్నారు.

విరాళాల సద్వినియోగానికే నూతన కార్యాలయం



చిట్టినగర్(విజయవాడపశ్చిమ): దాతలు ఇచ్చిన విరాళాలు సద్వినియోగం కావాలనే ఉద్దేశంతోనే నూతన కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని శ్రీశై లంలోని నగరాల అన్నదానం సత్రం అధ్యక్షుడు నల్లాని సూర్యారావు అన్నారు. సాయిరాం థియే టర్ సమీపంలోని సత్రం అడ్మినిస్ట్రేటివ్ కార్యాల యంలో మంగళవారం కమిటీ సభ్యులు మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సత్రం నిర్వహణపై కొంతమంది అసత్యాలను ప్రచారం చేస్తున్నారని, ప్రధాన కార్యదర్శి తీరు నచ్చక, దాతలు ఇచ్చిన విరాళాలు సద్వినియోగం కావాలనే భావనతోనే అడ్మినిస్ట్రేటివ్ కార్యాల యాన్ని ఏర్పాటు చేశామన్నారు. కమిటీని విడగొట్టి, కార్యాలయాన్ని ఏర్పాటు చేయించార నడం సరికాదన్నారు. సమావేశంలో పలువురు కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

డ్యాన్స్‌మాస్టర్ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు

పాయకాపురం(విజయవాడరూరల్): డ్యాన్స్‌మా స్టర్ గుంట్ల కృష్ణ(41) మృతిని నున్న పోలీసులు అనుమానాస్పద మృతిగా మంగళవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అయోధ్య నగర్‌కు చెందిన గుంట్ల కృ ష్ణకు 15 సంవత్సరాల క్రితం వివాహం అయిం ది. విభేదాల కారణంగా భార్యతో విడిపోయి తల్లి వద్ద అయోధ్యనగర్‌లో ఉంటున్నాడు. ఈ నెల 10వ తేదీన రాజీవ్‌నగర్‌లో స్కూల్ వద్ద డ్యాన్స్ ప్రోగ్రామ్‌కు వచ్చిన గుంట్ల కృష్ణ ఇంటికి తిరిగి వెళ్లలేదు. సోమవారం కుటుంబ సభ్యులు స్కూల్ వద్దకు వచ్చి విచారిస్తుండగా, వారికి పాతపాడు రోడ్డులో వైన్‌షాపు దగ్గర్లో ఉన్న ఫర్ని చర్ షాపు వెనుక వెంచర్‌లో గుంట్ల కృష్ణ చని పోయి ఉన్నట్లు తెలిసి వెళ్లి గుర్తించారు. మృతుని అన్న గుంట్ల రాము ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చంద్రబాబు, పవన్ కృష్ణలంక రిటైనింగ్ వాల్ సందర్శించాలి

ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్

గుణదల(విజయవాడ తూర్పు): తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఒక్కసారి విజయ వాడ వచ్చి కృష్ణలంక రిటైనింగ్ వాల్‌ను సందర్శిం చాలని ఎమ్మెల్యే, విజయవాడ సెంట్రల్ నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వెల్లంపల్లి శ్రీనివా సరావు అన్నారు. జగనన్న రావాలి-శ్రీనన్న కావాలి కార్యక్రమంలో భాగంగా సెంట్రల్ నియోజకవర్గం లోని ఒకటో డివిజన్‌లో కార్పొరేటర్ ఉద్దండి సునీతతో కలిసి మంగళవారం ఆయన పర్యటిం చారు. డివిజన్‌లోని మురళీనగర్‌లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లా డుతూ కృష్ణలంక రిటైనింగ్ వాల్, రివర్ ఫ్రంట్ పార్క్‌ను ప్రారంభించిందీ, కట్టింది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని అన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు చేయలేని అభివృద్ధిని విజ యవాడలో సీఎం జగన్ చేసి చూపించాడని తెలి పారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల పట్టాలను రిజిస్ట్రేషన్ చేసిన ఘనత కూడా వైఎస్



నగరంలోని ఒకటో డివిజన్‌లో పర్యటిస్తున్న వెల్లంపల్లి శ్రీనివాస్

జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. బెంజి సర్కిల్ ఫ్లై ఓవర్ నిర్మాణం మొదలుపెట్టి, పూర్తిచేసింది కూడా వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే నన్న సంగతి గ్రహించాలన్నారు. నగరంలో ఇన్ని మంచి కార్యక్రమాలు చేసిన జగనన్న పై బురద చల్లడం సబబు కాదన్నారు. విజయవాడలో మూడు నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ గెలవబో తోందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ అవుతు శైలజా రెడ్డి, ఎమ్మెల్సీ రుహుల్లా, ఒకటో డివిజన్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, డివిజన్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలను నిజం చేస్తూ అభివృద్ధి

పాయకాపురం(విజయవాడరూరల్): ప్రజల ఆకాం క్షలను నిజం చేస్తూ, సెంట్రల్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో మేటిగా నిలపడమే లక్ష్యంగా ముం దుకు వెళుతున్నట్లు రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపా ధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 64వ డివిజన్ విలేజి ఎన్జీఓస్ ఏ కాలనీలో రూ.14 లక్షల వ్యయంతో తాగునీటి పైపులైన్ పనులకు స్థానిక కార్పొరేటర్ యరగొర్ల తిరుపతమ్మతో కలిసి మం గళవారం ఆయన భూమిపూజ నిర్వహించారు. గత తెలుగుదేశం పాలకులు ప్రజలను మోసగించడానికి శిలాఫలకాలు వేయడం తప్ప పనులలో చిత్తశుద్ధి చూపలేదని విమర్శించారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 64వ డివిజన్‌లో ఇప్పటివరకు రూ.22 కోట్ల నిధులను ఈ ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేశామని ఎమ్మెల్యే మల్లాది విష్ణు వివరించారు. రానున్న రోజుల్లో ఇదే విధంగా అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్సార్ కాం



పైపులైను పనులకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు

గ్రెస్ ప్రభుత్వాన్ని మరోసారి భారీ మెజార్టీతో గెలి పించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కార్యక్ర మంలో నాయకులు యరగొర్ల శ్రీరాములు, ఎస్‌కే ఇస్మాయిల్, పందిరి వాసు, అక్కిశెట్టి నారాయణ, మాతా మహేష్, మేడా రమేష్, వెంకటేశ్వరమ్మ, సామ్రాజ్యం, సచివాలయ సిబ్బంది, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పుట్టగొడుగులతో మంచి పోషక విలువలు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): పుట్టగొడు గులు మంచి పోషక విలువలు ఉన్న ఆహారమని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ప్రకటించిం దని తనుశ్రీ మష్రూమ్ సెంటర్ డైరెక్టర్ టి.జయచం ద్ర చెప్పారు. పీబీ సిద్ధార్థ కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలోని వృక్షశాస్త్ర ప్రయోగశాలలో పుట్టగొడుగుల పెంపకంపై మంగ ళవారం వర్క్‌షాప్ జరిగింది. జయచంద్ర హాజరై పుట్టగొడుగులను పెంచే పద్ధతులపై విద్యార్థులకు ప్రయోగపూర్వకంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టగొడుగులు వర్షా కాలంలో బాగా తేమగా ఉండే ప్రదేశాల్లోనే పెరుగు తాయన్నారు. ప్రస్తుతం కృత్రిమ వాతావరణంలో కూడా వీటిని పెంచి కుటీర పరిశ్రమగా అభివృద్ధి చెందిందని చెప్పారు. మహిళలు, యువత ఇంటి దగ్గరే ఉంటూ చాలా తక్కువ పెట్టుబడితో లాభాలు సంపాదించే ఉపాధి మార్గం పుట్ట గొడుగుల పెంప కమని చెప్పారు. కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూ రావు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా రెండు వేలకు పైగా పుట్టగొడుగుల జాతులు ఉన్నాయ న్నారు. మన దేశంలో ముఖ్యంగా నాలుగు రకాల



పుట్టగొడుగుల పెంపకంపై అవగాహన కల్పిస్తున్న జయచంద్ర

జాతుల పుట్టగొడుగులు పెంపకం జరుగుతోందని, వీటిని తినడం ద్వారా మనిషి శరీరానికి అవసరమైన పోషక విలువలు అందుతాయని వివరించారు. కళా శాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్ మాట్లాడుతూ పుట్టగొడుగుల పెంపకం వ్యాపారాన్ని యువత చాలా తక్కువ పెట్టుబడితో ప్రారంభించవచ్చున న్నారు. కళాశాల వృక్ష శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ పి.శ్రీనివాసరావుతో పాటుగా అధ్యాపకులు డి.శ్రా వణి, డాక్టర్ ఎ.సాంబనాయక్, సీహెచ్ శిరీషతో పాటుగా పీబీ సిద్ధార్థ, దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై కేసు నమోదు

పెనమలూరు: యనమలకుదురులో బాలిక అదృశ్య మైన ఘటనపై పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యనమలకుదురు రామలింగేశ్వర నగర్ పుట్ట రోడ్డుకు చెందిన చోడవరపు నారాయ ణమ్మ, భర్త దుర్గారావు ఇద్దరు పిల్లలతో నివాసం ఉం టున్నారు. వారి కుమార్తె(16) పదో తరగతి చదువు తుంది. ఈ క్రమంలో ఈ నెల 10వ తేదీ రాత్రి ఎవ రితోనో ఫోన్ మాట్లాడుతుంటే తల్లి మందలించింది. అందరూ నిద్రపోయిన తరువాత కుమార్తె ఇంటి నుం చి అదృశ్యమైంది. ఆమె కోసం వెతికినా ఆచూకీ తెలియలేదు. దీంతో పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేశారు.

ప్రారంభమైన రంజాన్ ఉపవాస దీక్షలు

- రోజాలో పాల్గొన్న ముస్లింలు
- కళకళలాడుతున్న మసీదులు

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ ఉపవాస దీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. రం జాన్ మాసంలో రోజా పేరుతో చేపట్టే ఉపవాస దీక్షలను ముస్లింలు సంప్రదాయబద్ధంగా మంగళ వారం ప్రారంభించారు. తెల్లవారుజామున ప్రత్యేక ప్రార్థనలతో రంజాన్ మాసానికి స్వాగతం పలి కారు. మంగళవారం ఉదయం సహర్ స్వీకరించి రోజాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ముస్లింలు రంజాన్ మాసంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అవసరమైన సామగ్రి కొనుగోలు చేస్తూ బిజీబిజీగా కనిపించారు.

మసీదుల్లో ప్రత్యేక ఏర్పాట్లు

రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని నగరంలోని అన్ని మసీదు ప్రాంగణాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వన్‌టౌన్‌లోని సరాయి మసీదు, జుమ్మా మసీదు, వించిపేటలోని షాహీ మసీదుతో పాటు ఇస్లాంపేట బీఆర్పీ రోడ్డులోని మసీదులు, తారాపేటలోని మసీదుల్లో నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. కాళేశ్వరరావు మార్కెట్ సమీపం లోని సరాయి మసీదులో రంజాన్ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇందాద్‌ఘర్ నిర్వాహకులు తెలిపారు. ప్రత్యేక నమాజ్‌లతో పాటుగా ఇఫ్తార్ విం దు స్వీకరించేందుకు అనువుగా ఆయా ప్రాంగణాల్లో అదనపు వసతులను ఏర్పాటు చేశారు.

రద్దీగా దర్శనమిచ్చిన మసీదు ప్రాంగణాలు

రంజాన్ తొలి రోజు కావడంతో మంగళవారం సాయంత్రం రోజా దీక్షలను ముగించేందుకు ముస్లింలు పెద్ద సంఖ్యలో ఆయా ప్రాంతాల్లోని మసీదులకు చేరుకున్నారు. సాయంత్రం ప్రత్యేక నమాజ్‌ల్లో పాల్గొని ఉపవాసదీక్షలను విరమిం చారు. అక్కడే ఇఫ్తార్ విందుల్లో పాల్గొన్నారు. అం దరూ సామూహిక ఇఫ్తార్‌లో పాల్గొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయా మసీదు ప్రాంగణాలన్నీ రద్దీగా దర్శనమిచ్చాయి.

విద్యుద్దీపాలతో కళకళలాడుతున్న మసీదులు

నగరంలోని ఆయా ప్రాంతాల్లోని మసీదులన్నీ మంగళవారం విద్యుద్దీపాలతో కళకళలాడాయి. పలు ప్రాంతాల్లో ఇస్లాం సూక్తులను వివరించే పలు నమూనాలను కూడా ప్రత్యేక విద్యుద్దీపా లతో అలంకరించి ఏర్పాటు చేశారు. వీటితో వించిపేట, ఇస్లాంపేట, తారాపేట ప్రాంతాల్లో ఆధ్యాత్మిక శోభ దర్శనమి స్తోంది.



ఇఫ్తార్ కార్యక్రమంలో ప్రార్థన చేస్తున్న ఆసిఫ్, గౌస్‌మొహిద్దీన్ తదితరులు

ధార్మిక చింతన, క్రమశిక్షణకు ప్రతీక రంజాన్

వైఎస్సార్ సీపీ పశ్చిమ ఇన్‌చార్జ్ ఆసిఫ్

భవానీపురం(విజయవాడపశ్చిమ): ధార్మిక చిం తన, క్రమశిక్షణకు ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందని వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజ కవర్గ ఇన్‌చార్జ్ షేక్ ఆసిఫ్ అన్నారు. పవిత్ర రం జాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా విద్యా ధరపురం లేబర్ కాలనీలో గల మదీనా మసీదు ఆవరణలో మంగళవారం సాయంత్రం నిర్వహిం చిన ఇఫ్తార్ కార్యక్రమంలో ఆయన స్థానిక ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ ఇస్లాంలో రంజాన్ మాసానికి ఎంతో ప్రాధాన్యం ఉంద న్నారు. రంజాన్ మాసంలోనే పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిందని తెలిపారు. సమాజం లోని పేద, ధనిక వర్గాల మధ్య అంతరం లేకుం డా అందరూ సమానమేనని రంజాన్ పండుగ వివరిస్తుందన్నారు. రంజాన్ మాసంలో చేసే ప్రతి కార్యక్రమం అల్లాహ్ కృపకు కారణమవు తుందని అన్నారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్‌బోర్డ్ అధ్యక్షుడు షేక్ గౌస్‌మొహిద్దీన్, వైఎ స్సార్ సీపీ నాయకులు మైలవరపు దుర్గారావు, బాజీ బాబా, రిజాన్, రహమత్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలతో పాటు మొక్కలను ప్రేమతో పలకరించాలి

ఘనంగా ఎస్ఎస్‌జీ వార్షికోత్సవం

భవానీపురం(విజయవాడపశ్చిమ): కుటుంబం లోని పిల్లలతో పాటు ఇంటి ఆవరణలో పెంచుకుం టున్న మొక్కలను కూడా ప్రేమతో పలకరించాల ని, తద్వారా పిల్లల్లానే మొక్కలు కూడా చక్కగా ఎదిగి సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని పలువురు వక్తలు అన్నారు. సేవ్ ద నేచర్ బై గ్రోయింగ్ ట్రీస్ (ఎస్ఎస్‌జీ) ఫౌండేషన్ ఐదవ వార్షి కోత్సవం మంగళవారం భవానీపురంలోని హరిత బరంపార్క్‌లో గల ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరి గింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకురాలు కందుల శారదావాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పర్యావరణాన్ని, ప్రకృతిని కాపా డాలనే సంకల్పంతో ముందడుగు వేయాలని కోరారు. పుట్టిన రోజైనా, పెళ్లి రోజైనా ఒక మొక్క నాటి అందరికీ ఆక్సిజన్ పంచాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ మాజీ మేయర్ డాక్టర్ జంధ్యాల శం కర్ మాట్లాడుతూ ప్రకృతి ప్రేమికురాలు శారదా వాణి గత ఐదేళ్లుగా లక్షలాది మొక్కలను తమ ఫౌండేషన్ సభ్యుల ద్వారా వివిధ ప్రాంతాలలో నాటించి పర్యావరణాన్ని పరిరక్షించటం అభినంద నీయమన్నారు. ఆంధ్రా హాస్పిటల్ వైద్యుడు డాక్టర్ అచ్యుతరావు మాట్లాడుతూ ప్రతి ప్రాణికి స్వచ్ఛ మైన గాలి ఎంతో అవసరమని, అందుకు కావల్సిన మొక్కలను నాటడాన్ని ఒక ఉద్యమంలా చేపట్టిన శారదావాణి అభినం దనీయురాలన్నారు. కార్యక్రమంలో ఎస్ ఎస్‌జీ ఫౌండేషన్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.



బరంపార్క్‌లో మొక్క నాటుతున్న శారదావాణి, ఫౌండేషన్ సభ్యులు

ఆన్‌లైన్ మోసంతో నగదు స్వాహా

పెనమలూరు: ఆన్‌లైన్ మోసంతో నగదు స్వాహా అయిన ఘటనపై పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం పెదపులి పాక సాయినగర్‌కాలనీకి చెందిన నస్రీన్‌సుల్తానా కుటుంబ సభ్యులతో నివాసం ఉంటోంది. ఆమెకు కొద్ది రోజుల క్రితం గూగుల్‌లో ఒక వెబ్‌సైట్ లింక్ వచ్చింది. ఆమె లింక్ క్లిక్ చేయగా ఆన్‌లైన్ వ్యాపారం చేస్తే లాభాలు ఇస్తామని గుర్తు తెలియని వ్యక్తులు తెలిపారు. వారి మాటలు నమ్మి బాధితు రాలు తన వివరాలు తెలిపి వ్యాపార కార్యకలా పాలు నిర్వహించింది. ఆమె రావాల్సిన సొమ్ము ఆమెకు రాకపోగా ఆమె బ్యాంకు ఖాతా నుంచి దశల వారీగా రూ.82,119 మాయమైంది. మోసపో యానని గుర్తించిన బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

సాంకేతిక ప్రగతిని సరైన రీతిలో వాడుకోవాలి

ఎంపీ కేశినేని నాని

పటమట(విజయవాడ తూర్పు): మొబైల్ ఫోన్‌తోనే ప్రపంచం నడుస్తోందని, దినదినాభివృద్ధి చెందుతున్న టెక్నాలజీని సరైన రీతిలో వాడుకుంటే జీవితంలో ఉన్నతంగా స్థిరపడొచ్చని విజయవాడ ఎంపీ కేశినేని నాని యువతకు సూచిం చారు. ఎంపీ లాడ్స్ నిధులు రూ.25 లక్షలతో మేరీస్‌స్టెల్లా కాలేజీలో నూతనం గా నిర్మించిన కంప్యూటర్ ల్యాబ్‌ను ఎంపీ కేశినేని నాని మంగళవారం ప్రారం భించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తులో మన ఊహ కందని ఆవిష్కరణలు వచ్చే అవకాశం ఉందని, టెక్నాలజీతో పోటీ పడేందుకు విద్యా ర్థులు మానసికంగా సిద్ధంగా ఉండాలన్నారు. ఉద్యోగ, ఉపాధికి అవసరమైన అన్ని మెలకువలను నేర్చుకుని విజయవాడ ఖ్యాతిని ప్రపంచానికి చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ రేఖ, కరస్పాం డెంట్ డాక్టర్ లేనా క్వద్రస పాల్గొన్నారు.